క్లుప్తంగా

కొనసాగుతున్న స్వచ్ఛభారత్



గడ్డిని తొలగిస్తున్న యువకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో 293వ ఆదివారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వార్డుల్లో వీధులను శుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి డంప్‌యార్డ్‌కు తరలించారు.

ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందిస్తున్న ట్రస్టు సభ్యులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో నెలకొల్పనున్న శ్రీ గురు పీఠం శిలాన్యాసంకు హాజరు కావాలని పలువురు ప్రముఖులకు ఆదివారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. శ్రీ గురుపీఠం వ్యవస్థపకుడు శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సాయి టీవీ వ్యవస్థపాకులు అనిల్ సాయివాణి దంపతులను కలిసి ఆహ్వానించారు. శ్రీ గురుపీఠం శిలాన్యాసం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు తప్పకుండా హాజరుకావాలని శివకుమార్‌గౌడ్ కోరారు. వీరితో పాలు పలువురికి కూడా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బగలాముఖీ ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, శ్రీ గురు పీఠం ట్రస్టు సభ్యులు మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చాముండేశ్వరి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశామన్నారు.

పాపన్నపేటలో కాంగ్రెస్ మెజార్టీ 3,388

పాపన్నపేట(మెదక్): హోరాహోరిగా సాగిన పోలింగ్‌లో పాపన్నపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 3388 మెజార్టీ ఇచ్చారు. మొత్తం మండలంలో 41,429 ఓట్లు ఉండగా, 34,869 ఓటుహక్కు వినియోగించుకున్నారు. కాగా ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్‌కు 18,235, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి 14,847 వచ్చాయి. కాగా కాంగ్రెస్‌కు అత్యధికంగా మల్లంపేటలో 1108 బీఆర్ఎస్‌కు కొంపల్లిలో 229 మెజార్టీ వచ్చింది.

డీకేను కలిసిన ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు



డీకే శివకుమార్‌తో శ్రీకాంత్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ఐఎన్‌టీయూసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తెలంగాణ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం దిశానిర్దేశం చేసిన డీకేకు కృతజ్ఞతలు తెలిపినట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

'ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం'

గజ్వేల్‌రూరల్: రాష్ట్రంలో పదేళ్ల పాటు పాలన సాగించిన కేసీఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను ఆదివారం గజ్వేల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులపై దాడులను అరికట్టడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్లయ్య, డీబీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



శివ్వంపేట(నర్సాపూర్): ఎదుల్లాపూర్‌లో బీఆర్ఎస్ విజయోత్సవం

నర్సాపూర్: నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపుతో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టగా సునీతారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిపై 8855 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కాగా ఆ పార్టీ నాయకులు గోపి, శ్రీనాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి మిఠాయిలు పంచి పెట్టారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపొందడంతో కౌడిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, యువసేన యూత్ అధ్యక్షుడు నవీన్, సందీప్, వీరయ్య, రాయగిరి, మురళి, రాజు తదితరులు కౌడిపల్లిలో టపాసులు కాల్చి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

చేగుంట(తూప్రాన్): దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తు చేగుంట గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

కౌడిపల్లిలో బీఆర్ఎస్ కేవలం 420 లీడ్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి కేవలం 420 ఓట్ల మెజార్టీమాత్రమే వచ్చింది. ఆదివారం శాసనసభ ఎన్నికల కౌంటింగ్ జరిగింది. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సంబంధించి నాలుగు బూత్‌లుండగా 28528 మంది ఓటర్లు ఉన్నారు. కాగా 25665 ఓట్లు పోలింగ్ జరిగింది. ఇందులో బీజేపీకి 2,696, కాంగ్రెస్‌కు 10777, బీఆర్ఎస్‌కు 11197ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సొంత మండలంలో బీఆర్ఎస్‌కు కేవలం 420 ఓట్ల మెజార్టీ మాత్రమే వచ్చాయి.



కౌడిపల్లిలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



నర్సాపూర్‌లో ..

కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసిన నాయకులు



మనోహరాబాద్(తూప్రాన్): కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): రాందాస్‌గూడలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో దుబ్బాక నియోజకవర్గం నుంచి గెలిచిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేపట్టారు. మండల కేంద్రమైన శివ్వంపేటతో పాటు అన్ని గ్రామాల్లో బాణాసంచా కాల్చి విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు.

చిన్నశంకరంపేట(మెదక్): దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంతో నార్సింగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేశారు. నార్సింగి చౌరస్తాలో టాపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. మండలంలోని నర్సంపల్లి, బీమ్‌రావుపల్లి గ్రామాల్లో టాపాసులు కాల్చి బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేశారు.



కొల్చారం(నర్సాపూర్): దుర్గమ్మకు పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్సాపూర్ రూరల్: నృత్యాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

శ్రీకాంతాచారి ఆశయసాధనకు కృషి



చిలప్‌చెడ్(నర్సాపూర్): శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్



శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో అమరుడైన శ్రీకాంతాచారి ఆశ యసాధనకు అందరూ కృషి చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బాయికాడి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కాజిపల్లి సంతోష్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో శ్రీకాంతాచారి వర్ధంతా సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాయికాడి రామన్న, నాగరాజు, చంద్రశేఖర్‌చారి, శ్రీనివాస్‌చారి, రాజు, గిరి, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అంతారం గ్రామంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు,

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల జోష్



హవేళీఘణాపూర్(మెదక్): నృత్యాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రేగోడ్‌లో సంబరాలు ..

రామాయంపేట(మెదక్)/నిజాంపేట(మెదక్)/ రేగోడ్(మెదక్):/పాపన్నపేట(మెదక్)/ అల్లాదుర్గం (మెదక్)/ పెద్దశంకరంపేట(మెదక్)/ హవేళీఘణాపూర్(మెదక్): జిల్లాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు గెలుపొందడంతో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. రేగోడ్ మండలంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను జరుపుకున్నారు. పాపన్నపేటమండలంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీలు సంబరంగా జరిగాయి. అనంతరం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అందోల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా మెజార్టీ సాధించడంతో అల్లాదుర్గం మండలంలో కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మనోహరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్ గెలుపొందడంపై మెదక్‌వెంకటేశ్వర గార్డెన్స్‌లో మెదక్, హవేళీఘణాపూర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేసి ఫలితాలను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కేరింతలు కొడుతూ డ్యాన్సులు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. నారాయణఖేడ్ అభ్యర్థి డాక్టర్ సంజీవరెడ్డి గెలవడంతో ఆయన అభిమానులు పేటలో ర్యాలీ నిర్వహించారు. అందోల్‌లో దమోదర రాజనర్సింహ గెలుపొందడంతో టేక్మాల్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.



నిజాంపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాలు

రోహిత్ గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు

తూప్రాన్/ చిన్నశంకరంపేట(మెదక్)/ చేగుంట(తూప్రాన్): తూప్రాన్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి తూంకుంట నర్సారెడ్డి ఓటమి చెందడంతో కాంగ్రెస్ నాయకులు నిరాశకు లోనయ్యారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు గెలుపుతో సొంత గ్రామమైన కొర్విపల్లిలో సంబురాలు జరుపుకున్నారు. చిన్నశంకరంపేటలో సర్పంచ్ రాజిరెడ్డి అధ్వర్యంలో టాపాసులు కాల్చి పెద్ద ఎత్తున్న సంబురాలు చేశారు. మండల కేంద్రం చేగుంటలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో..



అల్లాదుర్గంలో కాంగ్రెస్ సంబరాలు



రామాయంపేటలో..



పాపన్నపేటలో..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో ..



పెద్దశంకరంపేటలో ..



చేగుంటలో ..



తూప్రాన్‌లో విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

లెక్కింపు హోరాహోరీగా..

నర్సాపూర్‌లో సునీత విజయం

- ఉత్కంఠగా సాగిన మెదక్, నర్సాపూర్ నియోకవర్గాల ఓట్ల లెక్కింపు



నర్సాపూర్: మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికన్న మెజారిటీ వచ్చింది. నియోజకవర్గంలోని ఓట్లను 22 రౌండ్లలో లెక్కించగా 16 రౌండ్లలో సునీతారెడ్డికి మెజార్టీ రాగా ఆరు రౌండ్లలో ఆవుల రాజిరెడ్డికి మెజార్టీ దక్కింది. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి 4322 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి 3645 ఓట్లు, బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్‌కు 1527ఓట్లు వచ్చాయి. రెండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3512 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4283 ఓట్లు, బీజేపీకి 355 ఓట్లు వచ్చాయి. మూడో రౌండ్‌లో సునీతారెడ్డికి 3156 ఓట్లు రాగా ఆవుల రాజిరెడ్డికి 3931 ఓట్లు, మురళీయాదవ్‌కు 784ఓట్లు వచ్చాయి. నాల్గవ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3950 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4316 ఓట్లు, బీజేపీకి 1221 ఓట్లు వచ్చాయి. ఐదవ రౌండ్ ఓట్ల లెక్కింపులో సునీతారెడ్డికి 4698 ఓట్లు రాగా ఆవుల రాజిరెడ్డికి 4521 ఓట్లు, మురళీయాదవ్‌కు 802 ఓట్లు వచ్చాయి. ఆరవ రౌండులో ఓటర్లు 3756 ఓట్లు బీఆర్ఎస్‌కు రాగా 3734 ఓట్లు కాంగ్రెస్‌కు, 598 ఓట్లు బీజేపీకి వేశారు. ఏడవ రౌండులో బీఆర్ఎస్‌కు 3355 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3738 ఓట్లు, బీజేపీకి 763 ఓట్లు వచ్చాయి. కాగా ఎనిమిదవ రౌండులో బీఆర్ఎస్‌కు 3755 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4283 ఓట్లు, బీజేపీకి 966 ఓట్లు వచ్చాయి. తొమ్మిదవ రౌండులో సునీతారెడ్డికి 3488 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3035 ఓట్లు, బీజేపీకి 978 ఓట్లు వచ్చాయి. పదో రౌండులో బీఆర్ఎస్‌కు 4246 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3872 ఓట్లు, బీజేపీకి 788 ఓట్లు వచ్చాయి. 11వ రౌండులో బీఆర్ఎస్‌కు 4498 ఓట్లు కాంగ్రెస్‌కు 3910 ఓట్లు, బీజేపీకి 784ఓట్లు వచ్చాయి. కాగా 12వ రౌండులో బీఆర్ఎస్‌కు 4010 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3793ఓట్లు, బీజేపీకి 1312 ఓట్లు వచ్చాయి. కాగా 13వ రౌండులో బీఆర్ఎస్‌కు 3949 ఓట్లు, కాంగ్రెస్‌కు 3793 ఓట్లు, బీజేపీకి 522ఓట్లు వచ్చాయి. 14వ రౌండులో బీఆర్ఎస్ అభ్యరి సునీతారెడ్డికి 4137 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి 4134 ఓట్లు, బీజేపీ మురళీయాదవ్‌కు 944ఓట్లు వచ్చాయి. 15వ రౌండులో బీఆర్ఎస్‌కు 4708 ఓట్లు, కాంగ్రెస్‌కు 4171 ఓట్లు, బీజేపీకి 867ఓట్లు వచ్చాయి. 16వ రౌండులో బీఆర్ఎస్‌కు 4149 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2787 ఓట్లు, బీజేపీకి 1347 ఓట్లు వచ్చాయి. 17వ రౌండులో బీఆర్ఎస్‌కు 4185 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2802 ఓట్లు బీజేపీకి 1874 ఓట్లు వచ్చాయి. కాగా 18వ రౌండులో బీఆర్ఎస్‌కు4227 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3055 ఓట్లు, బీజేపీకి 1475 ఓట్లు వచ్చాయి. 19వ రౌండులో బీఆర్ఎస్‌కు 2837 ఓట్లు, కాంగ్రెస్‌కు 2974ఓట్లు, బీజేపీకి 804 ఓట్లు వచ్చాయి. కాగా 20వ రౌండులో బీఆర్ఎస్‌కు 4632 ఓట్లు, కాంగ్రెస్‌కు 2760 ఓట్లు బీజేపీకి 1697 ఓట్లు వచ్చాయి. 21వ రౌండులో బీఆర్ఎస్‌కు 4876ఓట్లు, కాంగ్రెస్‌కు 2827 ఓట్లు, బీజేపీకి 1712 ఓట్లు వచ్చాయి. కాగా చివరి రౌండ్(22)లో బీఆర్ఎస్‌కు 3654 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2573 ఓట్లు, బీజేపీకి 573ఓట్లు వచ్చాయి. కాగా నోటాకు 22 రౌండ్లలో 1383 ఓట్లు వచ్చాయి.

రౌండ్	పద్మాదేవేందర్‌రెడ్డి (బీఆర్ఎస్)	రోహిత్‌రావు (కాంగ్రెస్)	విజయ్‌కుమార్ (బీజేపీ)
1)	3725	5136	213
2)	3268	3835	406
3)	3731	5101	433
4)	3504	4022	504
5)	3137	4203	546
6)	4188	4674	1313
7)	3863	4393	68
8)	4279	2917	118
9)	3998	4196	198
10)	3678	5280	1602
11)	3466	4618	1410
12)	4025	4752	857
13)	3874	3819	359
14)	3778	4948	341
15)	4101	5212	581
16)	4920	3925	646
17)	4457	3494	963
18)	3634	4202	569
19)	4450	4978	402
20)	2559	2996	239
	76,635	85,872	12,648